- డీప్‌ఫేక్ అత్యంత భయానకం: సత్యనాదెళ్ల
- ఇక ల్యాబ్‌లోనే చేప మాంసం తయారీ
- మధుమేహం సాకుగా క్లెయిమ్ తిరస్కరించొద్దు
- 41% దేశ జనాభా కట్టెలపొయ్యిపైనే వంట
- భర్తకు బదులు పిల్లలూ పెన్షన్ నామినీలే

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA





లబ్ధిదారు వివరాల్లేకుండానే 5 లక్షలదాకా బదిలీ ఐఎంపీఎస్‌లో వెసులుబాటు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి › 14


మంగళవారం TUESDAY 30.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 215 ‖ వెల (Price) రూ.6.50 | మహాత్మా గాంధీ వర్ధంతి

మంగళవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-10. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: చవితి ఉదయం 8-55 వరకు, తదుపరి పంచమి. నక్షత్రం: ఉత్తరఫల్గుణి రాత్రి 10-06 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 3-19 నుంచి సాయంత్రం 4-44 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-05 నుంచి ఉదయం 9-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-13 నుంచి రాత్రి 12-03 వరకు. అమృతకాలం: పగలు 1-57 నుంచి పగలు 3-46 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


*రైతుబంధు ఏదని అడిగిన పాపానికి జిల్లా పరిషత్తు చైర్మన్‌పైనే దాడి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారిక సమావేశంలోనే ఒక క్యాబినెట్ ర్యాంకు ప్రజాప్రతినిధిపై దౌర్జన్యానికి దిగింది.*

'రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతా' అంటూ ఇటీవల మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి సమక్షంలోనే సోమవారం ఈ దాడి జరగడం గమనార్హం. మంత్రి ప్రోద్బలంతో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. యాదాద్రి జిల్లా పరిషత్తు చైర్మన్ సందీప్‌రెడ్డిని అమర్యాదకరంగా ప్రభుత్వ కార్యక్రమం నుంచి బయటకు గెంటేశారు. కోమటిరెడ్డి ఉసిగొల్పడంతో కాంగ్రెస్ కార్యకర్తలూ రెచ్చిపోయారు. సందీప్‌రెడ్డిని నెట్టివేస్తూ దాడికి పాల్పడ్డారు.



యాదాద్రి జిల్లా గూడూరులో జరిగిన సమావేశంలో మంత్రి సమక్షంలో జడ్పీచైర్మన్‌ను గెంటివేస్తున్న పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలు

# జడ్పీ చైర్మన్‌పై దాడి

## మంత్రి కోమటిరెడ్డి దౌర్జన్యం.. రైతుబంధు ఏదని అడిగినందుకు సందీప్‌రెడ్డి గెంటివేత

అధికారంలోకి వచ్చి 60 రోజులైనా కాలేదు. మంత్రి కోమటిరెడ్డి నోటిదురుసుకు అడ్డూ అదుపూ లేకపోయింది. మంత్రి హోదా సైతం ఆయన మాట తూలుడును ఆపలేకపోయింది. దుర్భాషలాడటం పరిపాటిగా మారింది. రైతుబంధు అడిగితే చెప్పుతోకొడుతానంటూ రైతుల్ని అవమానించారు. చదువుకున్నోళ్లందరికీ ఉద్యోగాలివ్వలేమంటూ ఎకసెక్కాలాడారు. బీఆర్‌ఎస్‌పైన నోరు పారేసుకున్నారు. ఇటీవల వివిధ సందర్భాల్లో కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలివీ..

బీఆర్‌ఎస్‌ను 14 ముక్కలు చేస్తం. మేం తలుచుకుంటే ఆ పార్టీ ఎమ్మెల్యేలను 39 ముక్కలు చేస్తం.
*- ఈ నెల 22న భువనగిరి కలెక్టరేట్‌లో సమీక్ష సందర్భంగా..*

రైతుబంధు పెట్టుబడి సాయం ఇంకా రాలేదన్నోళ్లను చెప్పుతో కొట్టండి.
*- ఈ నెల 24న గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..*

చదువుకున్నోళ్లందరికీ ఉద్యోగాలివ్వలేం. అది సాధ్యం కాదు. అర్హులకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలిస్తాం
*- ఈ నెల 25న హాజీపూర్‌లో అభివృద్ధి పనుల ప్రారంభం సందర్భంగా..*

### ప్రభుత్వ కార్యక్రమంలో జడ్పీచైర్మన్‌పై అనుచిత వ్యాఖ్యలు
### సర్పంచ్‌గా కూడా గెలవలేని బచ్చా అంటూ అవమానం
### సందీప్‌రెడ్డి అభ్యంతరంతో మరింత చెలరేగిన కోమటిరెడ్డి
### పోలీసులను పెట్టి సమావేశం నుంచి వెళ్లగొట్టిన మంత్రి
### ఆయన ఉసిగొల్పడంతో జడ్పీచైర్మన్‌పై అనుచరుల దాడి

హైదరాబాద్/నల్లగొండ ప్రతినిధి/యాదాద్రి భువనగిరి, జనవరి 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి రెచ్చిపోయారు. ఎవరైనా రెతుబంధు ఇవ్వలేదని అంటే చెప్పుతో కొడతామన్న ఆయన వ్యాఖ్యలు మర్చిపోకముందే మరోసారి నోరు పారేసుకున్నారు. ఈసారి ఏకంగా జిల్లాలో అత్యున్నత ప్రొటోకాల్ కలిగిన జడ్పీ చైర్మన్‌నే అవమానపర్చేలా వ్యవహరించారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో అడ్డగోలుగా మాట్లాడడమే కాకుండా అధికార బలంతో జడ్పీ చైర్మన్‌ను పోలీసులతో వేదిక మీది నుంచి నెట్టివేయించారు. జడ్పీ చైర్మన్‌ను అవమానించే › 3వ పేజీలో

**కోమటిరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి**
**బీఆర్‌ఎస్ డిమాండ్**

**దురహంకారంతో పేట్రేగితే సహించం: కేటీఆర్**

**అధికార మదంతో కోమటిరెడ్డి ఆటవిక ప్రవర్తన: జగదీశ్‌రెడ్డి**

**కాంగ్రెస్ నియంతృత్వ పోకడకు నిదర్శనం: హరీశ్**

**అవమానిస్తే చూస్తూ ఊరుకోం: రావుల శ్రీధర్‌రెడ్డి**

› 3

## కొవిడ్ సమయంలో పుణ్యానికి పనిచేశారా?



నర్సింగ్ అభ్యర్థులపై వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రుసరుస

కొవిడ్ వారియర్లుగా తమ సేవలకు వెయిటేజీ ఇవ్వాలని కోరడంపై గుస్సా

'అప్పుడు జీతం తీసుకున్నారుగా..' అంటూ వెటకారపు వ్యాఖ్యలు › 11



## కింద కూర్చో.. లేదంటే గెట్‌లాస్ట్

**వేదికపై తన సీటు ఏదన్న జడ్పీటీసీపై మానకొండూర్ ఎమ్మెల్యే దౌర్జన్యం**

**ఇది కాంగ్రెస్ ప్రభుత్వమని హెచ్చరిక**

**ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తనను కలిశారా అంటూ అధికారులపై ఫైర్** › 3

**మండల సర్వసభ్య సమావేశంలో ఘటన**



## అదానీ, అంబానీలకు దేశ సంపద!

**కొద్దిమందికి పంచేందుకు స్వాతంత్ర్యం రాలేదు**

**రాముడి పేరిట రాజకీయాలు మానుకోవాలి**

**మతం పేరిట అలజడి సృష్టిస్తే ఊరుకోం: భట్టి**

**అదానీతో రేవంత్ ఒప్పందం కుదుర్చుకున్న కొద్దిరోజులకే డిప్యూటీ సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు**

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 29(నమస్తే తెలంగాణ): దేశ సంపదను అదానీ, అంబానీలకు ధారాదత్తం చేస్తున్న బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాదయాత్ర చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. కొన్ని కార్పొరేట్ శక్తులు పాదయాత్రను అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. దేశంలో ఆర్థిక అసమానతలు పోగొట్టి, లౌకికవాదాన్ని కాపాడడమే లక్ష్యంగా రాహుల్ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రను కాంగ్రెస్ శ్రేణులు గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సోమవారం సికింద్రాబాద్, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని, రాష్ట్రంలో బీసీ జనగణన చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని తెలిపారు. దేశ సంపదను అందరికీ సమానంగా పంచేందుకు బీసీ జనగణన జరగాలని రాహుల్ భావిస్తున్నారని పేర్కొన్నారు. రాముడి పేరిట రాజకీయాలు చేస్తున్న బీజేపీ మతం పేరిట అలజడి సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్నదని దుయ్యబట్టారు. వారి కుయుక్తులు, ఆటలను › 3వ పేజీలో

**వేసవిలో విద్యుత్తు కోతలుండవు**
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క › 10



## మోగిన రాజ్యసభ ఎన్నికల నగారా

**15 రాష్ట్రాల్లో 56 స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు**

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మూడు చొప్పున ఖాళీలు**

**షెడ్యూల్ ప్రకటించిన ఈసీ**

› 7



## మాజీ మంత్రి పీ నర్సారెడ్డి కన్నుమూత

**నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం**

**నిర్మల్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం**

**పీసీసీ అధ్యక్షుడిగానూ సేవలు**

**నివాళులర్పించిన సీఎం రేవంత్, మంత్రి సీతక్క**

› 11

## పోలీసులపై రోహింగ్యాల దాడి

మయన్మార్ దేశస్థుడి హత్యపై ఆందోళన ఉద్రిక్తం.. రాళ్లదాడి

కానిస్టేబుల్‌కు గాయాలు

› 3


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN


సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹70

ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 109 | డ్రెస్డ్ స్కిన్‌తో కిలో 190

రిటైల్ లైవ్ బర్డ్ కిలో 131 | స్కిన్‌లెస్ కిలో 216

Conditions Apply

## జేఈఈ జటిలం గణితం కఠినం

### ముప్పుతిప్పలు పెట్టిన ఫిజిక్స్ పేపర్
### తొలగించిన సిలబస్ నుంచి ప్రశ్నలు
### పరీక్షలో ఇబ్బందిపడిన జేఈఈ అభ్యర్థులు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): జేఈఈ మెయిన్ పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అభ్యర్థులతో ఆడుకుంటున్నది. సోమవారం షిఫ్ట్-1 పరీక్ష పేపర్‌లో గణితం, ఫిజిక్స్ ప్రశ్నలను కఠినంగా ఇచ్చారు. న్యూమరికల్ వ్యాల్యూ ప్రశ్నలు కఠినంగా, పెద్దవిగా ఉండటంతో సమాధానాలు › 7వ పేజీలో

**జేఈఈ నా వల్ల కాదు**

ఓడిపోయాను.. అమ్మానాన్నా క్షమించండి

నా ముందున్న చివరి ఆప్షన్ ఆత్మహత్యే

కోటాలో మరో విద్యార్థిని బలవన్మరణం › 7

నారాయణపూర్ పరిస్థితిపై

## కేసీఆర్ ఆరా

**పొలాలు ఎండుతున్నాయన్న వార్తలపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు ఫోన్**

**ఆరేండ్లుగా లేని సాగునీటి ఇబ్బందులు ఇప్పుడెందుకు వస్తున్నాయని ఆవేదన**

**రైతుల పక్షాన నిలబడాలని సూచన** › 11



# నారాయణపూర్ నుంచి సాగు నీళ్లొచ్చినయ్

**ఎల్లంపల్లి నుంచి 210 క్యూసెక్కులు విడుదల**

**ఒకే పంపు ద్వారా విడుదల చేసిన అధికారులు**

**ప్రాజెక్టులో అందుబాటులో 12 టీఎంసీల నీరు**

**4 మండలాల్లోని 7,500 ఎకరాలకే సాగునీరు**

**నీళ్లందక ఎండిన పొలాలు.. రైతుల అవస్థలు**

**'నమస్తే తెలంగాణ' కథనంతో అధికారుల కదలిక**

నమస్తే ఎఫెక్ట్

కరీంనగర్, జనవరి 29 (నమస్తే తెలంగాణ)/గంగాధర: 'నెర్రెలుబారిన మాగాణం' శీర్షికతో సోమవారం 'నమస్తే తెలంగాణ' ప్రధాన పత్రికలో ప్రచురితమైన కథనంపై నీటిపారుదల శాఖ అధికారులు స్పందించారు. సోమవారం సాయంత్రం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల ద్వారా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేశారు. రెండు పంపులు ఉన్నప్పటికీ ఒక పంప్‌ద్వారా 210 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. సాగునీరు › 11వ పేజీలో

## గయారాంలకు గడ్డుకాలం


### ఫిరాయింపులను అడ్డుకునేలా సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

నేతలు గోడ దూకితే, ఉన్న సభ్యత్వం ఊడినట్టే

స్పీకర్ అధికారాలపై అత్యున్నత ధర్మాసనం పరిమితులు.. ఫిరాయింపుదారుల్లో గుబులు

ఎన్సీపీ అనర్హత పిటిషన్లపై ఫిబ్రవరి 15ను డెడ్‌లైన్‌గా విధించిన సర్వోన్నత న్యాయస్థానం

శివసేన అనర్హత కేసుల్లోనూ ఇటీవల మహారాష్ట్ర స్పీకర్‌కు సుప్రీం ఆదేశాలు



హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ)/(స్పెషల్ టాస్క్ బ్యూరో): ఒక పార్టీ టికెట్‌పై గెలిచి మరో పార్టీలోకి ఫిరాయింపులకు పాల్పడే ప్రజాప్రతినిధుల రాజకీయ భవిష్యత్తు ఇకమీదట అంధకారం కానున్నది. ఫిరాయింపుదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా దేశ అత్యున్నత న్యాయస్థానం సోమవారం తీసుకున్న నిర్ణయమే ఇందుకు నిదర్శనం. మహారాష్ట్రలోని ఎన్సీపీని చీల్చి శివసేన (షిండే)-బీజేపీ ప్రభుత్వంలో చేరిన అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యేలపై ఎన్సీపీ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై ఫిబ్రవరి 15లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ధర్మాసనం ఆదేశించింది. గత ఏడాది మహారాష్ట్రలోని శివసేన ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు, మణిపూర్ మంత్రి అనర్హత వేటు పిటిషన్‌పై ఇచ్చిన కీలక ఆదేశాలు ఇప్పుడు పార్టీ ఫిరాయింపుదారుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. గతంలో ఫిరాయింపుదారులకు వ్యతిరేకంగా అందిన ఫిర్యాదులపై స్పీకర్ నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేయడంపై రాజ్యాంగ ధర్మాసనాలైన హైకోర్టు/సుప్రీంకోర్టుల న్యాయ సమీక్షకు ఆస్కారం ఉండేది కాదు. అయితే, › 10వ పేజీలో

## కొడంగల్‌లో మెడికల్ కాలేజీ!

### వైద్యకళాశాలలకు అనుబంధంగా నర్సింగ్, పారా, ఫిజియోథెరఫీ కాలేజీలు
### ఫార్మా కంపెనీలకు దవాఖానల 'పారిశుద్ధ్య' బాధ్యత అప్పగించాలి
### అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు, ప్రత్యేక గుర్తింపు నంబర్: సీఎం రేవంత్

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): కొడంగల్‌లో మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటును పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్, ఫిజియోథెరపీ, పారా మెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ మేరకు కామన్ పాలసీని తీసుకురావాలని ఆదేశించారు. సచివాలయంలో సోమవారం వైద్యారోగ్యశాఖపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరికీ యూనిక్ నంబర్ కేటాయించాలని, దీనిని ఆరోగ్యశ్రీతో అనుసంధానం చేయాలని చెప్పారు. దీంతో అత్యవసర › 10వ పేజీలో





వికారాబాద్ జిల్లా పరిగిలో బీఆర్‌ఎస్ సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# రాడార్‌తో వినాశనమే!

### పచ్చని వికారాబాద్ అడవులకు పెను నష్టం
### మా పదేండ్ల పాలనలో అందుకే రానియ్యలే
### కాంగ్రెస్ వచ్చిన 10 రోజుల్లో ఆగమాగం
### 12 లక్షల చెట్లు కొట్టేందుకు అనుమతిచ్చింద్రు
### 3 వేల ఎకరాలు తీసుకొని, చెప్రాసీ ఉద్యోగాలా?
### రాడార్ వ్యతిరేక పోరాటానికి బీఆర్‌ఎస్ అండ
### బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా

› 2




*అడవి పోతది, చెట్లు పోతయి, పర్యావరణం పోతది, మీదికెల్లి రేడియేషన్ సమస్య వస్తది తప్ప, రాడార్ కేంద్రంతో లాభం లేదు. ఈ విషయం తెలుసుకాబట్టే బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రానివ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది రోజుల్లోనే ఆగమాగంగా 12 లక్షల చెట్లను కొట్టేసే ప్రాజెక్టుకు జెండా ఊపింది. ఈ రాడార్ సెంటర్‌తో వికారాబాద్‌కు తీవ్ర నష్టం.*
*- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

## గోడదూకిన మణిపూర్ మంత్రికి సుప్రీం షాక్

పదవి నుంచి తొలగించడంతోపాటు ఆయన అసెంబ్లీకి రాకుండా ఆదేశాలు › 10

అనర్హతపై మూడు నెలల్లో తన నిర్ణయం చెప్పాలంటూ శాసనసభ స్పీకర్‌కూ డెడ్‌లైన్